RNI : APTEL / 2023 / 89152

1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 269 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 07 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 269 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 07 September 2025 PAGES : 8 PRICE : 3/-


## లఘుచిత్రాలు సామాజిక బాధ్యతను గుర్తు చేస్తున్నాయి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)**

సమాజంలో ప్రజలను చైతన్యపరిచి, సామాజిక రుగ్మతలను తొలగించేందుకు లఘు చిత్రాలు వేదికగా నిలుస్తున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు. పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నాలుగో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "నిడివి తక్కువ గల -మిగతా 2లో

## యూరియా లెక్కలు.. నిల్వల్లో తేడాలు ఉండొద్దు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)**

యూరియా సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. అధికారిక లెక్కలు, క్షేత్రస్థాయి నిల్వల్లో తేడా లేకుండా పర్యవేక్షించాలని చెప్పారు. శుక్రవారం ఆయన జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్‌లో ఎరువుల పంపిణీపై సమీక్షించారు. 'నిల్వలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు సరఫరా చేయాలి. గంగవరం, కాకినాడ పోర్టుల నుంచి -మిగతా 2లో

## నేడు చంద్రగ్రహణం... తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

చంద్రగ్రహణం కారణంగా తిరుమల ఆలయం మూసివేత
భక్తులకు 15 గంటల పాటు నిలిచిపోనున్న దర్శనం
ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు తాత్కాలికంగా రద్దు
ఎల్లుండి ఉదయం నుంచి యథావిధిగా దర్శనాలు



# ఎరువుల లభ్యతపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్...



**అధికారులకు కీలక ఆదేశాలు**
**ఎరువుల పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష**
**కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహణ**
**రాష్ట్రంలో 77 వేల టన్నులకు పైగా నిల్వలు**
**త్వరలో రాష్ట్రానికి మరో 56 వేల టన్నులు**
**క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఆదేశం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)**

రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, వాటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై ఆయన శనివారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎరువుల నిల్వలపై సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనికి అదనంగా, రేపు (ఆదివారం) కాకినాడ పోర్టుకు చేరుకోనున్న నౌక ద్వారా మరో 15 వేల మెట్రిక్ -మిగతా 2లో

## మోదీ గొప్ప ప్రధాని.. కానీ.. భారత్- అమెరికా సంబంధాలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 06)**

భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్- అమెరికా సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ గొప్ప ప్రధాని అని ప్రశంసించారు.

భారత్, రష్యాలకు దూరమయ్యాం అంటూ ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. దీనిపై మీడియా ప్రశ్నించగా.. ఆయన స్పందించారు. రష్యా (%ష్టతిరీరీరిబి%) నుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. అది తనను చాలా నిరాశకు గురిచేసిందన్నారు. అక్కడి చమురు కొనుగోలు చేయొద్దని భారత్‌కు చెప్పానన్నారు.

వెనక్కి తగ్గకపోవడంతో భారత దిగుమతులపై పెద్ద మొత్తంలో టారిఫ్‌లు కూడా విధించానన్నారు. తాను విధించిన 50 శాతం సుంకాలు చాలా ఎక్కువని అంగీకరించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉన్నారా? అని విలేకరి అడగ్గా.. కచ్చితంగా అని ట్రంప్ బదులిచ్చారు. 'నేను ఎప్పుడూ అదే కోరుకుంటా. ప్రధాని మోదీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటాను. ఆయన గొప్ప ప్రధాని. కానీ.. ప్రస్తుత సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. భారత్-అమెరికా మధ్య ప్రత్యేకమైన సంబంధం ఉంది. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని సమాధానమిచ్చారు. ఇటీవల మోదీ అమెరికాలో పర్యటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు.

అంతకుముందు భారత్, రష్యాలను అమెరికా కోల్పోయిందని.. అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో వ్యాఖ్యానించారు. భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు కలిసి ఉన్న ఫొటోను కూడా పంచుకున్నారు. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రష్యా, ఉత్తర కొరియాలతో కలిసి చైనా తమపై కుట్రపన్నుతున్నట్లు ఉందని ఆయన ఆరోపించారు. -మిగతా 2లో

## టారిఫ్‌ల వేళ.. ఐరాస సమావేశానికి మోదీ దూరం



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 06)**

భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్-అమెరికా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాలో జరగనున్న ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాని మోదీహాజరు కావడం లేదని తెలుస్తోంది. సెప్టెంబరు 9 నుంచి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ ప్రారంభమవుతుంది. 23 నుంచి 29 వరకు సర్వసభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు జరుగుతాయి. ఇందులో బ్రెజిల్ దేశాధినేత ప్రసంగంతో సమావేశాలు మొదలవుతాయి. అనంతరం అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ మాట్లాడతారు. తర్వాత భారత మంత్రి ప్రసంగం ఉంటుందని ఐరాస తన షెడ్యూల్‌లో పేర్కొంది. దీని ప్రకారం యూఎన్ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన స్థానంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ప్రసంగించనున్నారని సమాచారం. ఇది తుది షెడ్యూల్ కానందున సమావేశాల ప్రారంభానికి ముందు కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. ఇజ్రాయెల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాధినేతలు కూడా సమావేశాల్లో ప్రసంగించనున్నారు. -మిగతా 2లో

## జగన్ తెచ్చిన కాలేజీలను అమ్మేస్తున్నారు విడదల రజని ఫైర్

జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వం చంపేస్తోందన్న రజని
కాలేజీల ప్రైవేటీకరణ వెనుక పెద్ద స్కాం దాగి ఉందని ఆరోపణ
పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారని విమర్శ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)**

జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, వాటి ప్రైవేటీకరణ వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందని మాజీ ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ఆరోపించారు. పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్యాన్ని, వైద్య విద్యను దూరం చేసేందుకే ఈ కుట్ర పన్నుతున్నారని ఆమె విమర్శించారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, అనుబంధ ఆసుపత్రి ఉండాలన్న గొప్ప లక్ష్యంతో జగన్ ఈ కాలేజీలను ప్రారంభించారని రజని గుర్తుచేశారు. "పేదలకు ఉచితంగా వైద్యం, పరీక్షలు అందించాలనేది జగన్ ఆలోచన. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ కాలేజీలను అమ్మకానికి పెడితే పేద ప్రజల పరిస్థితి ఏమిటి? కోట్లు ఖర్చు పెట్టి చదివించే స్థోమత మధ్యతరగతి కుటుంబాలకు ఉంటుందా?" అని ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. కాలేజీల కోసం సేకరించిన భూములను కూడా ప్రైవేటుపరం చేయడం వెనుక భారీ స్కాం ఉందని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కాలేజీలను తిరిగి ప్రభుత్వపరం చేయడమే కాకుండా, ఈ కుంభకోణంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని ఆమె స్పష్టం చేశారు.అదేవిధంగా, దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా ప్రభుత్వం నీరుగార్చే -మిగతా 2లో

## మోదీ-ట్రంప్ బంధం చాలా ప్రత్యేకం



**అమెరికాతో భాగస్వామ్యానికి ప్రధాని అధిక ప్రాధాన్యం**
**ఇటీవల మోదీని 'మిత్రుడు' అని పొగిడిన ట్రంప్**
**వాణిజ్య ఉద్రిక్తతల నడుమ ఈ వ్యాఖ్యలకు ప్రాధాన్యం**
**భారత దిగుమతులపై అమెరికా 50 శాతం టారిఫ్‌ల విధింపు**

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 06)**

భారత్-అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాలు బలంగా ఉన్నాయని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, ఇరువురు అగ్రనేతల స్నేహబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ జైశంకర్ ఈ విషయంపై స్పందించారు. "అమెరికాతో మన భాగస్వామ్యానికి ప్రధాని మోదీ ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధానికి ఎప్పుడూ మంచి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి" అని ఆయన తెలిపారు. అమెరికాతో చర్చలు నిరంతరం కొనసాగుతాయని, ప్రస్తుతానికి ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని జైశంకర్ పేర్కొన్నారు. -మిగతా 2లో

## 'శాసనసభకు జగన్ రాకుంటే పులివెందులకు ఉప ఎన్నికలు తప్పవు'

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)**

'రాష్ట్ర అసెంబ్లీలో రూల్ ప్రకారం 18 స్థానాలు ఉంటేనే ప్రతిపక్ష హోదా పొందుతారు. ఆ విషయం తెలిసీ జగన్ చంటి పిల్లాడిలా మారాం చేస్తున్నారు' అని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు ఎద్దేవా చేశారు. సభలకు రానురాను అంటే పులివెందులకు ఉప ఎన్నికలు వస్తాయన్నారు. శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా పెదఅమిరంలో రఘురామ మాట్లాడారు. -మిగతా 2లో



## మొదటిపేజీ తరువాయి

## ఎరువుల లభ్యతపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్...

టన్నుల ఎరువులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. రాబోయే 10 రోజుల్లో అదనంగా మరో 41 వేల టన్నుల ఎరువుల నిల్వలు రాష్ట్రానికి రానున్నాయని వెల్లడించారు. దీంతో ఎరువుల కొరత అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఎరువుల సరఫరా వ్యవస్థలో ఎలాంటి లోపాలు ఉండకూడదని నొక్కిచెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నుంచి జిల్లా కలెక్టర్ల వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు ఎరువులు సక్రమంగా అందుతున్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

## లఘుచిత్రాలు సామాజిక బాధ్యతను గుర్తు చేస్తున్నాయి

లఘు చిత్రాలు సమాజానికి మంచి సందేశాలు అందిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్లు వచ్చాక వీటికి విపరీతమైన ఆదరణ పెరిగింది. నేటి యువతలో దాగిఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికితీసేందుకు ఇవి దోహదపడుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను యువత ఆవిష్కరిస్తున్నారు. వీటి ద్వారా కొత్త దర్శకులు, నటీనటులు తమ ప్రతిభ కనబరుస్తున్నారు. చిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి... ఇలా ఎందరో కళాకారులు రాణించారు" అని నిమ్మల రామానాయుడు తెలిపారు.

## యూరియా లెక్కలు.. నిల్వల్లో తేడాలు ఉండొద్దు
## మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

53 వేల టన్నుల యూరియా సమయానికి చేరుకునేలా రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోండి. రబీకి కేంద్రం 9.5 లక్షల టన్నుల యూరియా కేటాయించింది. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు' అని మంత్రి పేర్కొన్నారు.

యూరియా నిల్వలపై రోజూ మీడియాకు వివరణ ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు చేసేలా చూడాలని చెప్పారు. మన గ్రోమోర్ దుకాణాల వద్ద సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశను మంత్రి అభినందించారు. యూరియా పంపిణీపై సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు.

ఎరువుల అమ్మకాలకు ఈ-పంట, వెబ్‌ల్యాండ్‌ను అనుసంధానించే యోచన

ఎరువుల అమ్మకాలకు ఈ-పంట, వెబ్‌ల్యాండ్ డేటాను అనుసంధానించే యోచన చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 35% ఎరువుల అమ్మకాలతో మార్క్‌ఫెడ్ మెరుగైన ప్రగతి ప్రదర్శించిందని పేర్కొన్నారు. స్టాక్ బోర్డుల ద్వారా దుకాణాల్లో ఎరువుల లభ్యత తెలుసుకోవచ్చని సూచించారు. జులైలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో వరి సాగు కారణంగా ఆ నెలలో యూరియా వాడకం పెరిగిందని శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన మరో ప్రకటనలో తెలిపారు.

## రేపు చంద్రగ్రహణం... తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 06)**

ప్రయాణ ప్రణాళికలు మార్చుకోవాలని భక్తులకు టీటీడీ సూచన

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేసింది. చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న (రేపు) శ్రీవారి ఆలయ ద్వారాలను దాదాపు 12 గంటల పాటు మూసివేయనున్నట్లు ప్రకటించింది. ఈ కారణంగా, భక్తులకు దాదాపు 15 గంటల పాటు స్వామివారి దర్శన భాగ్యం ఉండదని స్పష్టం చేసింది.టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3:30 గంటల నుంచి, మరుసటి రోజు అంటే సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 3:00 గంటల వరకు ఆలయం మూసివేత కొనసాగుతుంది. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేయడం ఆనవాయతీ. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది.ఆలయం మూసివేత సందర్భంగా అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. సిఫార్సు లేఖలపై జారీచేసే దర్శనాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఈ మార్పుల దృష్ట్యా, తిరుమలకు యాత్ర పెట్టుకున్న భక్తులు తమ ప్రయాణ ప్రణాళికలను అందుకు అనుగుణంగా మార్చుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. వీలైతే, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే దర్శనం టికెట్లను బుక్ చేసుకోవడం మంచిదని సూచించింది. గ్రహణం ముగిసిన తర్వాత, సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం నుంచి ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి, దర్శనాలను యథావిధిగా పునఃప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

## మోదీ గొప్ప ప్రధాని.. కానీ.. భారత్- అమెరికా సంబంధాలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

గోల్ఫ్ రిసార్ట్‌లో జీ20 సమ్మిట్..

2026 జీ20 శిఖరాగ్ర సదస్సును మియామిలోని తన సొంత గోల్ఫ్ రిసార్ట్‌లో నిర్వహించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. వచ్చే ఏడాది డిసెంబరులో ఈ సమ్మిట్ జరగనుంది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్‌ను 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్' గా మార్చే ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు.

## మోదీ-ట్రంప్ బంధం చాలా ప్రత్యేకం

ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని 'తన మిత్రుడు', 'గొప్ప ప్రధాని' అని ప్రశంసించారు. దీనికి ప్రధాని మోదీ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు.రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో పాటు ఇతర అంశాలను చూపుతూ, అమెరికా ఇటీవల భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది "అన్యాయమైనది, అహేతుకమైనది" అని వ్యాఖ్యానించింది.

## టారిఫ్‌ల వేళ.. ఐరాస సమావేశానికి మోదీ దూరం

ఈ ఏడాది ఫిబ్రవరిలో మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారంటూ.. ట్రంప్ ఇటీవల భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో మోదీ యూఎన్ సమావేశాలకు కూడా దూరం కానుండటం గమనార్హం.

## జగన్ తెచ్చిన కాలేజీలను అమ్మేస్తున్నారు
## విడదల రజని ఫైర్

ప్రయత్నం చేస్తోందని రజని ఆరోపించారు. "లక్షలాది మందికి ప్రాణదానం చేసిన సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.4 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు" అని ఆమె మండిపడ్డారు. ఈ పథకాన్ని ప్రైవేటు బీమా కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నంలోనూ మరో స్కాం ఉందని ఆమె ఆరోపించారు.

"రాష్ట్ర ప్రజలను 120 ఏళ్లు బతికిస్తానని చెప్పే చంద్రబాబు, ముందు తురకపాలెంలో జరుగుతున్న మరణాలను ఆపాలి. డబ్బా మాటలు కట్టిపెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటంపై దృష్టి పెట్టాలి" అంటూ విడదల రజని ప్రభుత్వానికి హితవు పలికారు.

## 'శాసనసభకు జగన్ రాకుంటే పులివెందులకు ఉప ఎన్నికలు తప్పవు'

సభ్యులు 60 రోజులు అసెంబ్లీకి హాజరు కాకపోతే వారి సభ్యత్వం రద్దవుతుందన్నారు. ఉప సభాపతిగా వారు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని తాను కోరుకుంటున్నా.. వైకాపా వారు ఉప ఎన్నికలే కావాలనుకుంటే చేసేదేమీ లేదన్నారు.

## సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం



**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 6)**

విద్యార్థులను ఉత్తమమైన భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడంలో గురువుల పాత్ర కీలకం అని, సమాజ నిర్మాణం లో వారి భాగస్వామ్యం ఆవశ్యకం అని కంభం మాజీ జడ్పీటీసీ సయ్యద్ జాకీర్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 10 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శాలువా మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు తమ సేవలను గుర్తించి ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో మాజీ ఎంఈఓ షరీఫ్, విశ్రాంత ఉపాధ్యాయులు పానుగంటి ఆనందరావు, ప్రస్తుత ఉపాధ్యాయులైన సుబ్రహ్మణ్యం, గౌస్ ఖాన్, నబీ, విల్సన్, ఆదిల్, శమంతకమణి, సాహెరా బేగం, పద్మ, షహనాజ్ పర్వీన్, కుమార్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కంభం ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా, లయన్స్ క్లబ్ సభ్యుడు మహబూబ్ బేగ్, ఆరీఫ్, శామీర్, ఖాదర్, రసూల్, ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## కరేడు రైతులతో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ సమావేశం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 6)**




సెప్టెంబర్ 8వ తేదీన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్స్ ఐఏఎస్ ప్రకాశం జిల్లా పూర్వ కలెక్టర్ విజయ్ కుమార్ జి ఎస్ ఆర్ కె ఆర్ కరేడులో రైతులతో జరిగే సమావేశంలో పాల్గొంటారని లి బరేషన్ కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు జిల్లా కన్వీనర్ దమ్ము కేశవ్ ప్రకటన విడుదల చేశారు. కరేడు లో గత కొద్ది నెలలుగా భూ సేకరణను వ్యతిరేకిస్తూ రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఎక్స్ అధికారి విజయకుమార్ కరేడు రైతులను కలుసుకునేందుకు ఆయన నేరుగా హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు కోర్టు కరేడులో రైతు అవగాహన సదస్సు ను నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినది. ఈ సమావేశం 8వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి 7 గంటల వరకు జరుగుతుందని ఈ సమావేశం లో పలు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శ్రామిక ప్రధానోపాధ్యాయుడు ముత్తోజ్

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 6)**

వృత్తియే దైవంగా భావించి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఉద్యోగికి మీడియా వాచ్'అంచనాలకనుగుణంగా ప్రజల,అధికారుల, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల యొక్క మన్ననలు తప్పవనినిరూపించిన, ముత్తోజ్ సుధాకర్. ఈయన మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగాపనిచేయుచున్నాడు. ఈయన ప్రకాశం జిల్లా, కొమరోలు మండలం,ెడ్డిచర్లగ్రామానికి చెందిన వారు.ప్రస్తుతం ఈయన మార్కాపురంలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు.ఈయన చిన్నతనంనుండి మంచిక్రమశిక్షణ, పట్టుదల, ఆదర్శభావాలు కలిగిన ఈయన 1996నవంబర్27వతేదీన తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలో, పెద్దారవీడు మండలంలోని కలనూతలపాడులోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో, కంభంమండలంకాకర ్లజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో స్కూల్అసిస్టెంట్గా పనిచేశారు. 2023వ సంవత్సరంలో మండల కేంద్రమైనతర్లుపాడులోనిస్థానిక జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలకు ప్రధానోపాధ్యాయుడుగాబాధ్యతలు స్వీకరించారు. నాటి నుండినేటి వరకుపాఠశాలను సర్వతోముఖాభివృద్ధి చెందెందుకుగ్రామపెద్దలతో, పాఠశాలపూర్వవిద్యార్థులతో, అభిమానులతో, శ్రేయోభిలాషులతో, ఉపాధ్యాయబృందంతోకలిసి విడివిడిగాసమావేశం నిర్వహించివారిఅభిప్రాయసేకరణ ప్రకారంపాఠశాల స్థాపించి 75 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా వారి నుండి సుమారు 60 లక్షల రూపాయలు విరాళాలు సేకరించి వజ్రోత్సవ వేడుకలను కని,విని,ఎరుగనివిధంగా నియోజకవర్గ, పార్లమెంటుస్థాయిప్రజాప్రతినిధులను, సంబంధిత ఉన్నతాధికారులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించి అంగరంగ వైభవంగా జరిపి, ఈ పాఠశాల యొక్క గొప్పతనాన్ని నలుదిక్కులచాటారు. మంచిఆదర్శ భావాలు కలిగినప్రధానోపాధ్యాయు డైన ఎం సుధాకర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఆయన హోదాను పక్కనపెట్టి



సందర్భానుకూలంగా ఒకకూలిగా, శ్రామికుడిగా, వడ్రంగిగా, శిల్ప కళాకారుడిగా, ఉపాధ్యాయులలో ఒక ఉపాధ్యాయుడిగా విద్యార్థులలో ఒక విద్యార్థిగా, ఎలాంటి హావభావాలకు లోను కాకుండా అందరినికలుపుకొని పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు. దీంతో పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థుల యొక్క సమాచారాలు సేకరించి, గెట్టుగెదర్లాంటి కార్యక్రమాలు కో కొల్లలు జరిపి వారిద్వారా విరాళాలు సేకరించి పాఠశాలను అభివృద్ధి పథంలోనడిపారు. దీంతో జిల్లాలోఒక ప్రత్యేకమైనగుర్తింపు ఈ పాఠశాలకు దక్కింది. ఎం,సుధాకర్ ఏపాఠశాలలో ఉపాధ్యాయవృత్తిని అవలంబించిన, ఆ పాఠశాలల లోనూటికినూరుశాతం విద్యాభివృద్ధికి ఎనలేనికృషిచేయడం ఆయనకది పరిపాటి. నేటిబాలలేరేపటిపౌరులు అన్నసూక్తికనుగుణంగా తీర్చిదిద్దాలన్నదిఆయనముఖ్యఉద్దేశం. ఈయనలోఆదర్శఉపాధ్యాయుడికి ఉండాల్సినలక్షణాలన్నీ ఇమిడిఉండటాన్ని గమనించినసంబంధిత అధికారులుగుర్తించిఈయనకృషికి తగిన ఫలితంగా రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డును రాష్ట్రమంత్రుల చేతుల మీదుగా పొందడాన్ని తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతు ఇంకా అత్యున్నత పురస్కారాలు పొందాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.





# చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

4

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 6)**

ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా సూర్యలంక బీచ్ లో బీచ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శనివారం, స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో రియల్ ఎస్టేట్, బంగారు నగల వ్యాపారులు, బీచ్ రిసార్ట్ యాజమాన్యం, రైస్ మిల్లర్స్, పెట్రోల్ బంక్, ఎరువులు, విత్తనాల వ్యాపార సంఘ సభ్యులతో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా సూర్యలంక బీచ్ లో రాష్ట్రస్థాయిలో బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలను ఈనెల 26,27,28 తేదీలలో సూర్యలంక బీచ్ మరియు రామాపురం బీచ్ లలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరిచే విధంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫెడ్ లైట్ల మధ్య వాలీబాల్, కోకో, బాక్సింగ్, ఫెన్సింగ్ వంటి క్రీడా పోటీలు, సాహసోపేతమైనటువంటి హెలికాప్టర్ల విన్యాసాలు, స్పీడ్ బోట్స్, భారీ స్థాయిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం 4 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమాలు తిలకించే విధంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రకాల రుచికరమైన ఆహార పదార్థాలను సందర్శకుల కొరకు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. భారీ స్థాయిలో ప్రజలను ఆకర్షితులు అయ్యే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్ కి ఒక మంచి గుర్తింపు రావాలని, అన్ని ప్రాంతాల నుంచి, రాష్ట్రాల నుంచి ప్రజలు రావాలని తద్వారా జిల్లాలో ఉన్నటువంటి రిసార్ట్లు,రిటైల్ షాపులు, రవాణా, చేనేత వస్త్రాల విక్రయాలు పెరిగేందుకు, జిల్లా వ్యాపార లావాదేవీలు అభివృద్ధి చెందాలనే ఒక దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్ ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 97.52 లక్షల రూపాయలను విడుదల చేసిందని ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్ లో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు ఆర్థిక సహాయం అందజేయాలని జిల్లా కలెక్టర్ సంస్థల సభ్యులకు విజ్ఞప్తి చేశారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో సూర్యలంక, రామాపురం బీచ్ లను మరో గోవా బీచ్ గా తీర్చిదిద్దాలని లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే బాపట్లలో 200 రిసార్ట్లు ఆరు స్టార్ హెూటల్స్ ఉన్నాయని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన చెప్పారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా సూర్య లంక బీచ్ ను అభివృద్ధి చేయుటకు కేంద్ర ప్రభుత్వం 97.52 లక్షల రూపాయలను విడుదల చేసిందని, అందులో ఇప్పటికె 50 కోట్ల వరకు టెండర్లు కూడా పిలవడం జరిగిందని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లా వ్యవసాయం, పర్యాటక, విద్యా మరియు ఆక్వా రంగాలపై ఆధారపడి ఉందని, రాష్ట్ర తలసరి ఆదాయం కేవలం పర్యాటక రంగం నుండి ఎక్కువగా వస్తుందనే ఉద్దేశంతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రపంచ పర్యాటక దినోత్సవంను సూర్యలంకలో బీచ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు.







బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి రాయల్ మెరైన్స్ సంస్థ నుండి మరియు ఆక్వా పరిశ్రమ నుండి 45 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. బీచ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అందరూ తమ వంతు సహాయం చేయాలని ఆయన వివిధ సంస్థల సభ్యులను కోరారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం మాలకొండయ్య మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్ ద్వారా చీరాల, బాపట్ల ప్రాంతాలపై ప్రజల దృష్టిని కేంద్రీకరించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చేనేతల ద్వారా తయారు చేయబడిన కుప్పడం చీరలకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడం వలన ఈరోజు చేనేతల జీవన ప్రమాణాలు మెరుగుపడి వారి వ్యాపారాలు వృద్ధి చెందుతున్నాయని ఆయన తెలిపారు. (తరువాయి 4లో...)



# మాజీ మంత్రి బాలినేనితో ఎంఎన్ రెడ్డి భేటీ మాజీ డిఆర్‌యుసిసి మెంబర్

**(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, సెప్టంబర్ 6)**

మాజీ మంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డితో మార్కాపురం పట్టణానికి చెందిన మాజీ డిఆర్‌యుసిసి మెంబర్ ఎం ఎన్ రెడ్డి హైదరాబాదులోని బాలినేని నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఇరువురి మధ్య ప్రకాశం జిల్లాలో జనసేనపార్టీ పురోగతి, పార్టీలో జరుగుతున్న సంఘటనల పై ఆసక్తికర చర్చ జరిగినట్టు సమాచారం. బాలినేని శ్రీనివాసరెడ్డి ఎంఎన్‌రెడ్డితో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృత స్థాయిలోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ భేటీలో షేక్ అన్వర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సూచించిన మోతాదులోనే యూరియా వాడాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 6)**

సాగు భూమి సామర్థ్యం మేరకు రైతులకు సూచించిన మోతాదులోనే యూరియా వాడాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యూరియా వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. రైతులకు యూరియా కొరత రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. నియమితులైన ఎన్ఫోర్స్మెంట్ టీంలోని అధికారులంతా క్షేత్రస్థాయిలో పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. మండల, గ్రామస్థాయిలోని వ్యవసాయ శాఖ అధికారులు సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. గత ఏడాది జిల్లాలో 88 వేల హెక్టార్లలో వరి పంటలు సాగు చేయగా, ప్రస్తుతం 90 వేల హెక్టార్లకు వరి సాగు పెరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో 2.24 లక్షల ఎకరాలలో రైతులు వరి సాగు ప్రారంభించినట్లు తెలిపారు. పంటల సాగును దృష్టిలో ఉంచుకుని 20 వేల టన్నుల యూరియా కావాలని అంచనా వేశామన్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు 21,609 టన్నుల యూరియా జిల్లాకు విడుదల అయిందన్నారు. వాటిని అన్ని గ్రామాలలోని రైతులకు పంపిణీ చేశామన్నారు. రేపల్లె వ్యవసాయశాఖ ఏడి పరిధిలో 1.20 లక్షల ఎకరాలు వరి పంట సాగు ప్రారంభం కాగా, 5,660 టన్నుల యూరియా రైతులకు చేరాయన్నారు. బాపట్ల వ్యవసాయశాఖ ఏడి పరిధిలో 1.25 లక్షల ఎకరాల వరి పంట సాగు చేపట్టే అవకాశం ఉన్నందున 4,576 టన్నుల యూరియాను రైతులకు ఇచ్చామన్నారు. చీరాల, పర్చూరు, అద్దంకి వ్యవసాయశాఖ ఏడిల పరిధిలో వరి పంట తక్కువగా సాగవుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధీనంలో 230 టన్నుల యూరియా, డిసిఎంఎస్ వద్ద 500 టన్నులు, సహకార శాఖ వారి వద్ద 530 టన్నులు అందుబాటులో ఉందన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులోనే ఉందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు. అధిక మోతాదులో వేస్తే కలిగే నష్టాలను రైతులకు (తరువాయి 4లో...)





# ప్రత్యేక గిరిజన గ్రీవెన్స్‌లో పాల్గొని సమస్యలు విన్నవించుకున్న కరేడు గిరిజన యానాదులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 6)

గిరిజన యానాదులమైన మేము కొన్ని తరాలుగా కరేడు గ్రామంలో నివసించుచున్నాము. ముఖ్యంగా మా సమస్యలు ఇండోసోల్ పరిశ్రమకు మేము వ్యతిరేకిస్తున్నామని ప్రత్యేకంగా మమ్మలను టార్గెట్గా పెట్టుకుని మమ్మలను భయభ్రాంతులకు గురి చేసేందుకు మాలో మాకు వాగ్వాదాల జరిపి కేసులు పెట్టించటం దుర్మార్గపు చర్య ఈరోజు వరకు కూడా ఆధార్ కార్డులు లేక కొంతమందికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందుకోలేక పోతున్నారు. ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తద్వారా ఆధార్ కార్డు లేని వారికి పూర్తిస్థాయిలో ఆధార్ కార్డులు అందించాలని కోరారు. అదేవిధంగా మొగిలి దరువు సంఘం బాలకోటయ్య సంఘం కోటిరెడ్డిగుంట తిరపతి గుంట సంఘం పుర్లుగడ్డ సంఘం వారికి ఇళ్ల పట్టాలు లేవు కానీ వారు 50 సంవత్సరాలు పైబడి వారు అక్కడే నివసించుచు జీవనం కొనసాగిస్తున్నారు.ప్రత్యేకంగా మన్నేడుకోట పంచాయతీ తిరపతి గుంట సంఘంకు నాలుగు అడుగులు ఎత్తు మట్టిదోలించి వారికి ప్రత్యామ్ న్యాయం చేయాలని సగవర్గంగా కోరుకున్నారు. గిరిజన యానాదులమైన మాకు టచ్ సెల్ ఫోన్ లేవు ఒకవేళ ఉన్న గ్రూపులు చూసే అలవాటు లేదు మరియు పేపర్ చూసే అలవాటు అసలే లేదు.కనుక ప్రత్యేకంగా గిరిజనులకు గ్రీవెన్స్ పెట్టాలని అనుకున్నప్పుడు విలేజ్ విఆర్వోలు మరియు సచివాలయ సిబ్బందితో మాకు కబురు అందేలా చేయగలరని విన్నవించుకుంటూ ఉలవపాడు హెడ్ క్వార్టర్ లో ఇదే గ్రీవెన్స్ 15 రోజులకు ఒకసారి నిర్వహించాలని ఒక ఆధార్ సెంటర్ కూడా ఉలవపాడు మండల కేంద్రమైన హెడ్ క్వార్టర్ లో ఉండేలా చేయాలని అర్జీల ద్వారా కోరారు.ఈ విషయంలో గౌరవనీయులు సబ్ కలెక్టర్ గారు స్పందించి అన్ని విధాల మీరు అడిగిన కోరికలకు నేను సహకరిస్తారని సానుకూలంగా సమాధానం ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో యానాదుల చైతన్య వేదిక కమిటీ చైర్మన్ కత్తి బాలకోటయ్య అధ్యక్షులు పొట్లూరి రవి కమిటీ సభ్యులు పొట్లూరు వెంకటరావు సిపిఎం కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి జి వెంకటేశ్వర్లు ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీపీ కుమార్, న్యూ డెమోక్రసీ రైతు కూలీ సంఘం ఆర్ మోహన్, కే నాంచార్లు, సిపిఎం నాయకులు ఈసం విజయ్, కత్తి సుజాత, మల్లవరపు లలిత, మానికల సుజాత, కత్తి వరదయ్య, తలపల భాగ్యలక్ష్మి, కత్తి చిన్నమ్మాయి, తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పనిచేస్తున్నారని, బీచ్ ఫెస్టివల్ ద్వారా ఇతర ప్రాంత ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఈ ప్రాంతాలను సందర్శించి ఇక్కడ ఉత్పత్తి అయ్యే జీడిపప్పు, చేనేత వస్త్రా వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. చేనేత వస్త్రాల వ్యాపారాలను అభివృద్ధి పరచడానికి చీరాలలో హ్యాండ్లూమ్ హబ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి చెందుటకు అందరూ వారికి తోచిన విధంగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్,జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డీఎస్ఓ అమిర్ భాష, బాపట్ల చీరాల రెవెన్యూ అధికారులకు గ్లోరియా చంద్రశేఖర్, బాపట్ల చీరాల మున్సిపల్ కమిషనర్లు రఘునాథరెడ్డి అబ్దుల్ రషీద్, బాపట్ల చీరాల మండల రెవెన్యూ అధికారులు సలీమా, గోపికృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. కారుణ్య నియామక కోటాలో ఉద్యోగం పొందిన 13 మందికి శనివారం ఆమె నియామక పత్రాలను ఇచ్చారు. ఆడిట్, రెవెన్యూ, పరిశ్రమలు, రిజిస్ట్రేషన్, కార్మిక శాఖలలో వీరికి ఉద్యోగాలు కల్పించారు. విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానానికి చేరుకునేలా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు సూచించిన మోతాదులోనే యూరియా వాడాలి

వివరించాలన్నారు. అన్ని గ్రామాలలో టాం టాం వేయించాలన్నారు. క్షేత్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అవగాహన లేకుండా యూరియా వాడరాదన్నారు. యూరియా కొరత లేదనే విషయాన్ని రైతులకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, వ్యవసాయశాఖ అధికారి అన్నపూర్ణ, డి సి ఓ శ్యాంసన్, మార్క్ఫెడ్ జిఎం కరుణశ్రీ, వ్యవసాయ శాఖ ఏడీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన పోకూరి రాంబాబు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 6)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కందుకూరు నియోజకవర్గానికి చెందిన పోకూరి రాంబాబు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పోకూరి రాంబాబుకి కొత్త బాధ్యతలపై అభినందనలు తెలుపుతూ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకొని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. పోకూరి రాంబాబు మాట్లాడుతూ, తనకు ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టరుగా అవకాశం కల్పించడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలుపుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ఎమ్మెల్యే ఏ బాధ్యత అప్పజెప్పినా సమర్థంగా నిర్వహిస్తానని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల కై న్యాయ పోరాటం చేయాలి

## దళిత, గిరిజన, బి.సి. సంఘాల సమాలోచన రాష్ట్ర సదస్సులో నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

ఎస్సీ ఎస్టీ, బీసీలు తమ హక్కుల కోసం న్యాయ పోరాటం చేయాలని, సంక్షేమం, అభివృద్ధి, సబ్ ప్లాన్ నిధుల సాధనకు కూటమి ప్రభుత్వంపై ఉద్యమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు పిలుపునిచ్చారు. శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్లో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ, అభివృద్ధి, రక్షణ మరియు భూమి, విద్య, ఉపాధి చట్టాలపై దళిత, గిరిజన, బి.సి. సంఘాల సమాలోచన రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సు సమన్వయకర్త నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ రక్షణ చట్టానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలు కంప్లైంట్ చేస్తే కేసులు కట్టొద్దని ఉన్నత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. తప్పనిసరి కేసులు కట్టాల్సిన సందర్భంలో, బాధిత ఎస్సీ ఎస్టీలపై కూడా కౌంటర్ కేసులు కట్టాలని కూటమి పెద్దలు మార్గ నిర్దేశికత్వం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపి నియోజకవర్గంలోని కలికివాయ బిట్రగుంట గ్రామంలో అంబేద్కర్ చిత్రపట ఊరిగింపును అడ్డుకున్న అగ్రకుల నిందితులను 5 నెలలైనా, అరెస్టు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం మీద, కూటమి నాయకుల మీద సెల్ఫోన్లో పోస్ట్ ఫార్వర్డ్ చేశారనో, కామెంట్ పెట్టారనో తెలిస్తే ఆగమేఘాల మీద అరెస్టులు చేస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వద్దని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్తున్నా, అగ్రకుల నిందితులకు 41 ఏ నోటీసులిచ్చి (స్టేషన్ బెయిల్) ఇళ్లకు పంపుతున్నారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించకుండా కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని నమ్మించి ఓట్లు వేయించుకున్న ప్రభుత్వం లోన్ల కోసం అప్లికేషన్లు కూడా పెట్టుకోకుండా ఆన్లైన్ ఆపేసి దళిత సంక్షేమానికి చాప చుట్టిందన్నారు. ఎస్సీ ఎస్టీల హత్య కేసుల్లో 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాల్సి ఉండగా, ఆఖరికి ఐదు సెంట్ల స్థలం కూడా ఇవ్వటం లేదని నాగేంద్ర మండిపడ్డారు. రాష్ట్రంలో వేలాది ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. దళిత నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్.ఎస్.కే.ఎఫ్.డి.సి మరియు ఎన్.ఎస్.ఎఫ్.డి.సి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసగించిందన్నారు. రాజధాని పేరిట, పరిశ్రమల పేరిట వేలాది ఎకరాల భూములను సమీకరించి ఇండోసోల్, అదానీ కంపెనిలకు కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీలు మరణిస్తే గౌరవంగా పాతి పెట్టేందుకు స్మశాన స్థలాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ చెప్పినట్టు హక్కులను పోరాడి సాధించాలని నాగేంద్ర పిలుపునిచ్చారు. ముందుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, శ్రీనివారావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, దళిత బహుజన ఫ్రంట్ నేత కొరివి వినయకుమార్ లతో కలసి ఉద్యమ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలనుకొండ శివాజీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పేరిపోగు వేంకటేశ్వరరావు, గిరిజన నాయకులు అనుమల వంశి, తదితరులు పాల్గొన్నారు.

# కరేడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 6)

కరేడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని రైతు ఉద్యమ నాయకులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇండో సోలార్ పరిశ్రమ వారు బలవంతంగా భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తే రైతులు ముక్తకంఠంతో వ్యతిరేకించిన సందర్భంగా తట్టుకోలేని పరిశ్రమల వారు యూట్యూబ్ ఛానల్ పేరుతో గ్రామంలో రైతుల మధ్య గొడవలు సృష్టిస్తూ వ్యవహరిస్తున్న సందర్భంగా 30 యాక్టు అమలులో ఉండగా మీరు ఎలా గ్రామంలోకి వచ్చారని ప్రశ్నించిన రైతుల పై అక్రమంగా కేసులు బనాయించి భయపెట్టాలని చూడటం కుదరదన్నారు. ఎట్టి పరిస్థితులలో కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. 30 యాక్ట్ అమల్లో ఉండగా గ్రామంలోకి ప్రవేశించిన వ్యక్తుల పై వెంటనే కేసు నమోదు చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మా గ్రామంలో ఊరగుంటమ్మ గుడి వద్ద కూర్చొని గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులపై ఇంతవరకు పోలీసు వారు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి


## వామపక్షాల పిలుపు

## ట్రంప్ టారీఫ్ లను నిరసిస్తూ నిరసన




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

టారీఫ్‌ల పేరుతో ఆర్థిక విధ్వంసం సృష్టిస్తున్న అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం అమెరికా అధ్యక్షుడు ప్రపంచ దేశాల పై విధించిన 50%, టారీఫ్ సుంకాల ప్రక్రియను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సాగర్ హోటల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం ఒంగోలు నగర అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకురాలు పద్మ, సిపిఐ నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అప్పుల కుప్పగా మారిన అమెరికా ఆర్థిక వ్యవస్థ ను కాపాడుకునేందుకు ప్రపంచ దేశాలపై టారీఫ్ సుంకాల పేరుతో వాణిజ్య యుద్ధానికి తెగబడుతుందని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ అమెరికా టారీఫ్ సుంకం విధించడం వల్ల భారత దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆక్వారంగంతో పాటు ఇతర ఆహార ఉత్పత్తులు, వస్త్రాలు ఎగుమతులు నిలిచిపోయి రైతులు, పారిశ్రామిక వేత్తలు తీవ్ర సంక్షోభంలో పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా నుంచి ఆయిల్ దిగుమతి పై ట్రంప్ ఆంక్షలు,బెదిరింపులకు కూడా ప్రధాని మోడీ నోరు మెదపలేని స్థితిలో ఉండటం సిగ్గుచేటు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ ఆర్థిక విధానాల వల్ల దేశంలో అనేక పరిశ్రమలు మూతపడిన దశలో ట్రంప్ టారీఫ్ ఆంక్షల కారణంగా ఆక్వా రంగంలో ఒక కంటైనర్ రొయ్యలు ఎగుమతిపై రూ 1.20 కోట్లు సుంకం రు 1.80కోట్లు పెంచడంతో ఎగుమతులు నిలిచిపోయాయన్నారు. దేశ అంతరంగిక వ్యవహారాల్లో ట్రంప్ మితిమీరిన జోక్యం వల్ల భారతదేశ సార్వభౌమాధికారానికి భంగం కలుగుతుందని, ట్రంప్‌కు తొత్తుగా వ్యవహారిస్తున్న మోడీ చర్యలను తప్పు




పట్టారు. కాగా ఎన్నికల హామీమేరకు ఆక్వా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలని, ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయాలని డిమాండ్ చేశారు. అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బహుళ ప్రపంచం ఏర్పడుతుందన్నారు. ప్రజలు అమెరికా సామ్రాజ్యవాదాన్ని సహించరని, సామ్రాజ్యవాదానికి ప్రజలందరిని కూడగట్టి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం ఎల్ నాయకురాలు ఎస్ లలితకుమారి మాట్లాడుతూ ట్రంప్ టారీఫ్ కారణంగా వ్యవసాయ రంగం సామ్రాజ్య వాదుల హస్తగతం అయ్యే ప్రమాదం ఉందన్నారు. సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్ మాట్లాడుతూ ప్రపంచ పోలీస్‌గా మిలటరీ వ్యవస్థతో యుద్ధోన్మాదాన్ని సృష్టించిన ట్రంప్ టారీఫ్‌ల పేరుతో వాణిజ్య యుద్ధానికి తెరలేపాడని దుయ్యబట్టారు. అమెరికాను అప్పులకుప్పగా మారిందని, దాని నుంచి బయట పడేందుకు సైనిక, వాణిజ్య, విద్యా, వైద్య ఒప్పందాల పేరుతో ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని దునుమాడారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూ ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థ ను రూపొందించుకునేలా ప్రభుత్వం పై రాష్ట్రాలు వత్తిడి పెంచాలన్నారు. దీనికి ప్రజలందరూ ఉద్యమం చేపట్టాలని, టారీఫ్ రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసి రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బంకా సుబ్బారావు, వి బాలకోటయ్య, కె రమాదేవి, నాయకులు కె ఎఫ్ బాబు, సి హెచ్ వినోద్, జి ఆదిలక్ష్మి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్, పీడీఎస్‌యు నాయకులు ఎల్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు

## చేతుల మీదగా పురస్కార అవార్డును అందుకున్న

## తంగెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు గుంటగాని భాస్కర్‌రావు



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, సెప్టెంబర్ 6)



మద్దిపూడి మండలంలోని తంగెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుంట గాని భాస్కర్ రావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. మంగళగిరి సచివాలయంలో జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేతుల మీదగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు, భాస్కర్ రావు గతంలో కూడా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కూడా దక్కించుకున్నారు,భాస్కర్ రావు గత 16 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తున్నారు. గతంలో యరజర్ల పాఠశాలలో పనిచేసిన సమయంలో విద్యార్థుల ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను పాఠశాలలో చేర్పించి ఆదర్శ ఉపాధ్యాయుడిగా ఆ గ్రామ ప్రజల మన్ననలు పొందారు,అంతటితో ఆగకుండా పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకారంతో ఎంతో సహకరించారు భాస్కర్ రావు,ఆ పాఠశాలను దాతలు సహకారంతో పలు విధాలుగా అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు ఉపాధ్యాయుడు భాస్కర్, ఆసమయంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించారు,దాతల సహకారంతో కొంత నగదును బ్యాంకు అకౌంట్లో జమ చేసి ఆ వచ్చిన వడ్డీతో విద్యార్థులకు బహుమతులు ప్రోత్సాహాలు అందించి తల్లిదండ్రులు, గ్రామస్తులు,విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు ఉపాధ్యాయుడు భాస్కర్ రావు, 2019 నుంచి తంగేళ్లలో పనిచేస్తున్నారు, అక్కడ కూడా దాతలు సహకారంతో పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్, ప్రహరి గోడకు గేట్లు ఏర్పాటు చేయించారు, తాను ఎక్కడ పని చేసినా విద్యార్థులను ప్రోత్సహించడం, విద్య అభివృద్ధికి కృషి చేయడం, పాఠశాలలో మౌలిక వసతులకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం భాస్కరరావు ప్రత్యేక ఉపాధ్యాయుడిగా గుర్తింపు తెచ్చుకోవడం ఆనవాయితీగా మారింది, తాను దళిత జాతుల నుండి రావడం, తల్లిదండ్రులు నేర్పిన విద్యా బోధనలతో నేటికీ తాను నేర్చుకున్న సంస్కారం మర్యాదలతో ప్రజల మన్ననలు పొందుతూనే ఉన్నారు, ఉపాధ్యాయుడు భాస్కరరావు స్వస్థలం కనిగిరి నియోజకవర్గం, మండల కేంద్రంమైన పీసి పల్లి గ్రామనికి చెందిన ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన భాస్కరరావుని మండల విద్యాశాఖ అధికారి ఇవి రంగయ్య అభినందించారు. సహచర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక నిమజ్జనంలో ఇద్దరి మృతి పై ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దిగ్భ్రాంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

కొత్తపట్నం మండలం గుండమాల తీరంలో మోటుమాల గ్రామానికి చెందిన నాగరాజు, పాలచందర్ మృతి చెందారని, వినాయకుని నిమజ్జనానికి వెళ్లి ఇద్దరు తెలుగుదేశం పార్టీకి చెందిన భక్తులు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే జనార్దన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలను ఫోన్లో పరామర్శించి అండగా వుంటామని, మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వినాయక నిమజ్జనం సమయంలో భక్తులు అందరూ స్వీయ జాగ్రత్తలు పాటించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సూచించారు.

# ఎరువులు, పురుగుమందుల షాపులు ఆకస్మిక తనిఖీలు



(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 6)

ఒంగోలు విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విజిలెన్స్ , రాఘవరావు, విజిలెన్స్ , శివ నాగ ప్రసాద్ వారి ఆధ్వర్యం లో కొండపి మండలం పరిధిలోని ప్రైవేటు ఎరువులు దుకాణాల పై ఆకస్మిక తనిఖీలు చేసారు.మొదటగా వెంకట దివ్య ట్రేడర్ షాపులో ఎరువులు, ధరల పట్టికను, ఈ పాస్ మెషిన్‌లో స్టాక్ కి గోడౌన్ లోని స్టాక్ ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు . వెంకట హనుమన్ ట్రేడర్స్ షాప్ లో నిల్వ ఉంచిన స్టాక్ కి ఈ పాస్ మెషిన్ నందు నమోదు చేయకపోవడం వలన ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్ రకం 12.0 మెట్రిక్ టన్నులు ఎరువులను 312,000 విలువ గల వాటిని తాత్కాలికంగా అమ్మకాని నిలిపివేసారు,వెంకట హనుమన్ ఫెర్టిలైజర్స్ షాప్ నందు నిలువ ఉన్న ఎరువులకు సరైనా ఫారం లే నందున 20:20:0:13 రకం 6.75 మెట్రిక్ టన్నుల ఎరువులను 175500 విలువ గల వాటిని తాత్కాలికంగా అమ్మకాన్ని నిలిపి వేస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.అలాగే ఎరువుల అమ్మే షాప్ వాళ్ళు అందరూ ధరల పట్టికను ప్రతి రోజు అప్డేట్ చేయాలని మరియు స్టాక్ రిజిస్టర్, ఈ పాస్ మెషిన్ నందు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని చెప్పారు. రైతులు అందరు కూడా మీరు కొనే ప్రతి ఎరువు బస్తా కి రసీదు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

# నేడు పోలేరమ్మ అమ్మవారి గుడి మూసివేత

(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 6)

సెప్టెంబర్ 7వ తేదీ అమావాస్య సందర్భంగా కామేపల్లిలోని పోలేరమ్మ అమ్మవారి గుడి మూసివేయనున్నారు. ఆదివారం నాడు సంపూర్ణ చంద్రగ్రహణం కావున ఆరోజు అర్చక స్వామి సూచన మేరకు శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవాలయం మధ్యాహ్నం 2గంటలకి దర్శనం నిలిపి ఆలయం మూసి వేయబడుతుందన్నారు. మరుసటి రోజు ఉదయం సోమవారం అమ్మవారికి సంప్రోక్షణ అనంతరం యదావిధిగా దర్శనం ఏర్పాటు ఉంటుందన్నారు. మీడియా మిత్రులు సదరు విషయమును మీ పత్రికల ద్వారా భక్తులకు తెలియ జేయ వలసినదిగా కోరారు.



# నూతన 108ను ప్రారంభించిన డాక్టర్ శకుంతల





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 6)

కొత్త అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 అంబులెన్సును రీజనల్ మేనేజర్ విజయ్ కుమార్ సూచనల మేరకు ఏరియా హాస్పిటల్ సూపరడెంట్ డాక్టర్ శకుంతల శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కొత్త అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సు ను కందుకూరు డివిజన్ కి ఇవ్వడం జరిగింది అని అన్నారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్సు ని ప్రజలు వినియోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెహికల్ సూపర్వైజర్ ప్రభాకర్, డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ హరిబాబు, హాస్పటల్ సిబ్బంది,108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలు, మహిళా సాధికారత, సంక్షేమం పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)






మహిళభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మిషన్ శక్తీ పధకం అమలులో భాగంగా, మహిళలు, బాలికలకు సంబంధించి ఆరోగ్యం, సాధికారీత, సంక్షేమం వంటి అంశాలు గురించి అవగహన కల్పించటం కోసం సెప్టెంబర్ 2 నుండి 12 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహనా కార్యక్రమం సంకల్ప్, హెచ్ఈడబ్ల్యూ లో భాగంగా శనివారం ఒంగోలు కాలేజీ హాస్టల్ 1,2,3, జేడీ శీలం భవన్ నందు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ సువర్ణ పాల్గొని, మహిళా చట్టాలు, మహిళా సాధికారత, సంక్షేమం గురించి, భవిష్యత్ లక్ష్యాల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు, సామజికంగా యువతులు ఎదురుకుంటున్న సమస్యల గురించి, ఏవిధంగా పరిష్కారం చేసుకోవొచ్చో అవగాహన కల్పించారు. ఓఎస్సీ ద్వారా అందుతున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మిన్ జ్యోతి సుప్రియ, ఏఎస్సై గౌతమీ, హాస్టల్ వార్డెన్స్ శ్రీలత , శిరీష, 350 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బిఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో హౌస్ ఇనాగరేషన్

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 6)

కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు నందు ఉన్న బి ఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ లో శనివారం "హౌస్ ఇనాగరేషన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హౌస్ సిస్టంలోని విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించి వారికి ఇంగ్లీష్ ప్రావీణ్యం గల ఉపాధ్యాయులను హౌస్ మాస్టర్లుగా నియమించి విద్యార్థులలో స్పోకెన్ ఇంగ్లీష్ సామర్థ్యం పెంచేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుంది. ఇందులో మెరిట్ సాధించిన గ్రూపులను విజేతలుగా ప్రకటించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ గ్లోబల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ భాషను అనర్గళంగా మాట్లాడటం వలన ప్రపంచ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. విద్యా సంస్థల డైరెక్టర్ జి బాల భాస్కరరావు మాట్లాడుతూ కాయిన్ సిస్టం ద్వారా విద్యార్థులలో ఇంగ్లీష్ భాష పట్ల అభిరుచి, ఆసక్తి పెరిగి తద్వారా ఐఐటీ, ఎన్ఐటీలలో సీట్లు సాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి నరేంద్రబాబు, డీన్, ప్రిన్సిపాల్స్, ఇతర, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# క్విస్ కళాశాల విద్యార్థులకు అంతర్జాతీయ విశ్వవిద్యాలయంలో ఇంటర్న్‌షిప్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)



ఒంగోలులోని క్విస్ ఇంజినిరంగ్ కళాశాల తమ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందిస్తోంది. దానిలో భాగంగా యూకేకి చెందిన ప్రముఖ కార్డిఫ్ యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించనుంది. ఇప్పటికే మొదటి బ్యాచ్ లో 30 మంది అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్లు పొందారు. శుక్రవారం రెండో బ్యాచ్ మొదలైంది. ఈ శిక్షణలో భాగంగా 33 మంది విద్యార్థులు ఆన్ లైన్ లో 45 రోజుల పాటు అడ్వాన్స్ డ్ సాఫ్ట్ వేర్ ఇంజినీరింగ్ లో ఇంటర్న్ షిప్ చేయనున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కార్డిఫ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాజ్ రామచంద్రన్ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను బోధించనున్నారు. క్విస్ కళాశాలలో శుక్రవారం ఇంటర్న్ షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్విస్ కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జాఫర్ అలి, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సీఎస్ ఈ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఏఐఎమ్ ఎల్ హెచ్ వోడీ డాక్టర్ జి. లక్ష్మీ వర ప్రసాద్, ఐటీ హెచ్ వోడీ డాక్టర్ సెంథిల్ పర్యవేక్షించారు.

# చాకిచెర్ల, పెద్ద పట్టపుపాలెం హైస్కూల్లో హెచ్ఐవి, ఎయిడ్స్, డ్రగ్స్ పై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 6)

మండల పరిధిలోని చాకిచెర్ల పెదపట్టపుపాలెం హై స్కూల్ నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో స్కూల్ ప్రధానోపాధ్యాలు సహకారం తో హెచ్ ఐ వి, ఎయిడ్స్, డ్రగ్స్, క్షయ, సుఖవ్యాధులు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హెచ్ యం సలీం మాట్లాడుచు ప్రతి ఒక్కరూ డ్రగ్స్, హెచ్ ఐ వి , పరిసరాల పరిశుభ్రత, పై అవగాహన కలిగి ఉండాలని, హెచ్ ఐ వి ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అని అంటించుకొను వ్యాధి అన్నారు. కావున ఎవ్వరు ఈ వ్యాధి కి గురి కాకుండా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ ఐ వి అనేది ఒక వైరస్ అని, ఇది ఒకరి నుండి మరొకరికి నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుంది అని, సురక్షితం కాని లైంగిక సంబంధాలవలన ,కలుషితమైన సూదులు, సిరంజీలు, కలుషితమైన రక్త మార్పిడి వలన, హెచ్ ఐ వి తో జీవిస్తున్న తల్లి నుండి పుట్టబోవు బిడ్డకు వస్తుందని, తెలియజేసినారు హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారికి ప్రభుత్వం వారు ఎ ర్ టి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని , ఎ ర్ టి మందులు క్రమం తప్పకుండా వాడేవారికి ఎ ర్ టి ఫించన్ ప్రభుత్వం వారు ఇవ్వడం జరుగుతుందని తెలియజేసినారు , భారత ప్రభుత్వం హెచ్ ఐ వి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చట్టం 2017 ద్వారా హెచ్ ఐ వి సోకినవారికి కూడా సమాన హక్కులు కల్పిస్తుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో హెచ్ యం సలీం, స్టాఫ్ సెక్రటర్ సుదర్శి భాస్కర్ రావు,, ఉపాధ్యాయులు, హాస్పిటల్ స్టాఫ్, ఆశ వర్కర్స్, విద్యాకమిటి చైర్మన్ వాయలు తిరుపతి ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో డాక్టర్ చక్కా వెంకట కేశవరావుకి ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 6)

కందుకూరు వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం కందుకూరు పట్టణంలోని ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావుకి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల రాష్ట్ర కో కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా ఘనంగా సన్మానించి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ వాసవి సేవాదళ్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది. డాక్టర్ రవ్వా





శ్రీనివాసులు మాట్లాడుతూ తోటి ఆర్యవైశ్యులైన కేశవరావుకి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు రావటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వారు చేస్తున్న వివిధ రకాల సేవలను గుర్తు చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ట్రెజరరీ ఇన్నమూరి శ్రీనివాసులు, గుర్రం చిన్న అల్లూరయ్య, ఐపిసి గుర్రం మంజుల కుమారి, వాసవి క్లబ్ లెజెండ్స్ సెక్రటరీ గాధంశెట్టి మణికుమార్, ట్రెజరరీ కొణిజేటి విజయ్ కుమార్, వాసవి వనితక్లబ్ ప్రెసిడెంట్ నారాయణ సుకన్య, ట్రెజరరీ తటవర్తి బీబీ జానమ్మ, జెడ్ సి కొత్తూరి నటరాజకుమారి, ఆర్‌సి కోట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం ఆవిర్భావ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

ఏపీజేఏసీ అమరావతి (మహిళా విభాగం) ఆవిర్భావ దినోత్సవాన్ని డీఆర్వో బి చిన ఓబులేసు కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీజేఏసీ అమరావతి ప్రకాశం చైర్మన్ పి మధుసూధనరావు, ఏపీజేఏసీ మహిళా విభాగం కార్యదర్శి శ్రీదేవి, ఏపీఆర్ఏఎస్ఏ కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, ఏపీఆర్ఏఎస్ఏ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు బి సాయి శ్రీనివాసరావు, ఏపీఆర్ఏఎస్ఏ జిల్లా సభ్యుడు వై ప్రశాంత్, తిరుపతమ్మ, అనంతలక్ష్మి, లక్ష్మి హాజరయ్యారు. కలెక్టర్ కార్యాలయం నుండి, డిప్యూటీ తహసీల్దార్లు మీనా, హరిథ, మేరీ, లక్ష్మీ భాయ్ అలాగే కలెక్టర్ కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు. ఈ సందర్భంగా మహిళల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల పై అవగాహన కల్పించడమేగాక పరస్పర అనుభవాలను పంచుకునేందుకు వేదికగా ఇది నిలిచింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.





# అకస్మాత్తుగా వచ్చి వినాయకుని మండపం పై పడిన టపాసు

## అందరూ నిమజ్జనానికి తరలిపోవడంతో తప్పిన ప్రమాదం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్‌లో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఇరాన్ టీ స్టాల్ పక్కనే రేషన్ డీలర్ నాగబాబు గణేష్ విగ్రహం పెట్టి ఉదయం 10 గంటలకు నిమజ్జన నిమిత్తం ఊరేగింపుకు వెళ్లారు. మధ్యాహ్నం 3.15 నిమిషములకు గణేష్ మండపం ఖాళీగా ఉన్నది. ఈ మండపం పైన ఎక్కడి నుంచో అవాయసువాయి వచ్చి పడి పందిరిపై పడి కాలిపోయింది. గమనించిన చుట్టుపక్కల వాళ్ళు నీళ్లతో ఆర్పే ప్రయత్నం చేసారు. ఇంతలో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం లేదు. ఎటువంటి ఆస్తి నష్టం వాటిల్లలేదని స్థానికులు తెలిపారు.





# గుంతల నిర్మాణ పనుల పై మండల స్థాయి సమీక్ష సమావేశం







(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 6)

హనుమంతునిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీస్ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి అవసరమైన హార్టికల్చర్ సర్వే పై చర్చించారు. పనులను వేగవంతం పూర్తి చేయాలని ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు పనులను సమర్థవంతంగా అమలు చేయడానికి మార్గదర్శకత్వం అందించారు.

# బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో గోల్డెన్ స్టార్ అవార్డ్స్ పంపిణీ




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 6)

మండల కేంద్రమైనతర్లుపాడులోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ గోల్డెన్ స్టార్ అవార్డ్స్ ను ప్రతి తరగతిలో ఎఫ్ఏ 1 పరీక్షలో వచ్చిన మార్కుల్లో టాప్ టెన్ ర్యాంకులు పొందిన విద్యార్థులకు మొత్తం 50 మంది విద్యార్థులకు అవార్డు బహూకరించారు. వీరికి ఒక్కొక్కరికి వంద రూపాయలు విలువగల జామెట్రీ బాక్స్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ప్రధానఉపాధ్యాయఅవార్డు గ్రహీత ముత్తోజు సుధాకర్ బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ తరఫున అవార్డు డైరెక్టర్ ప్రదప్, ఎస్ఏ మ్యాథ్స్, అలాగే ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. అవార్డు విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ చైర్మన్, షేక్ చాంద్‌బాషాని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

షణ్ముఖ
వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
8 | 07.09.25 ఆదివారం

# బాధిత కుటుంబాన్ని ఆదుకున్న ఆటో యూనియన్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 6)

మనవారికి మనమే సాయం చేయాలి అని సంకల్పంతో బాపట్ల ఉప్పరపాలెం చెందినటువంటి ఖర్గా నరసింహారావు ఆగస్టు 28వ తారీఖున మరణించడం జరిగినది నరసింహారావు బాపట్ల పాత బస్టాండ్ ఆటో యూనియన్ లో సభ్యుడు గా ఉండటం వలన తన కుటుంబానికి సహాయం చేయాలనే సంకల్పంతో సహా మిత్రులు యూనియన్ సభ్యులు అందరు కలిసి బాపట్ల పాత బస్టాండ్ ఆటో యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది.అంతేకాకుండా వారికి ఏ ఇబ్బంది ఉన్న మిత్రులుగా యూనియన్ సభ్యులుగా ఎప్పుడు తోడుంటమని ఆటో కార్మికులు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కర్రీ శ్రీనివాస్‌తో పాటు ఆటో డ్రైవర్లు ఓనర్లు పాల్గొన్నారు.

# 9న జరిగే అన్నదాత పోరును విజయవంతం చేయండి

## రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి వెలిచర్ల ధనకోటి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 6)

సాగు చేసే రైతులకు అందవలసిన యూరియా బస్తాలు కూటమి నేతల కనుసన్నలలో బ్లాక్ మార్కెట్ కు తరలిపోతుంటే బక్కచిక్కిన రైతు యూరియా దొరుకుతుందనే ఆశతో గంటలు గంటలు క్యూలో నిలుచుని కాళ్లు తీటలతో, ఒట్టి చేతులతో ఇంటికి తిరుగు ముఖం పడుతుంటే, ఆ బక్కచిక్కిన కౌలు రైతు సాగుచేయలేక, కౌలు కట్టలేని పరిస్థితులలో నేడు అల్లాడి పోతున్నాడు. మరో పక్క స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి అపరిపక్వ విధానాలతో యూరియా పోలాలలో చల్లితే క్యాన్సర్ వస్తుందని మాట్లాడుతూ వరి పంట వేయద్దండీ ధర రాదండీ అని మాట్లాడుతుంటే ఆ రైతుకు మనో ధైర్యం ఎవరిస్తారు. అందుకే రైతు సమస్యల కోసం పోరుబాట పట్టాడు మాజీ ముఖ్యమంత్రి జగనన్న కార్యకమ్రంలో భాగంగా ఈ నెల 9న కందుకూరు ఆర్డీవో ఆఫీసు దగ్గర కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగే శాంతియుత నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నిమజ్జనంలో అపశృతి ప్రమాదవశాత్తు సముద్రంలో పడి ఇద్దరు మృతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

గణేష్ నిమజ్జనం సందర్భంగా కొత్తపట్నం మండలం మోటుమాల సముద్రతీరంలో ఇద్దరూ ప్రమాదవశాత్తు చనిపోయినారు. గణేష్ విగ్రహం నిమజ్జనం తర్వాత అందరూ వెళ్ళిపోయినారు. కానీ నలుగురు సముద్ర స్థానానికి దిగారు. వారిలో ఇద్దరు గల్లంతైనారు. వారి మృతదేహాలు గుండమాల బీచ్ వద్ద తేలాయి. చనిపోయిన వారు పురిని నాగరాజు (45), మోటుమాల గ్రామము కొత్తపట్నం మండలం, పురిని పాల చంద్రరావు (45) మోటుమాల గ్రామం కొత్తపట్నం మండలంగా గుర్తించారు.

# అన్నదాతకు అండగా వైసీపీ పోస్టర్ ఆవిష్కరించిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 6)

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 9 తేదీన జరిగే అన్నదాత అండగా వైసీపీ పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే కార్యాలయం ముందు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు దొండేటి నాగేశ్వరరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గం ఐటీ విభాగం అధ్యక్షులు దుద్యాల రామకృష్ణారెడ్డి, ఐటి విభాగం రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డి, బచ్చులకూరి రీహెన్, త్రిపురాంతకం ఐటీ వింగ్ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రెడ్డి, పెద్దారవీడు మండలం ఐటివి అధ్యక్షులు మూల హర్షవర్ధన్‌రెడ్డి, యర్రగొండపాలెం ఐటీ వింగ్ అధ్యక్షులు కందుల వెంకటసుబ్బారెడ్డి, పెద్ద దోర్నాల ఐటీ వింగ్ అధ్యక్షుడు వెన్న కాశీశ్వరరెడ్డి, పుల్లలచెరువు మండల ఐటి విభాగం నాయకులు పంతంగి అంజిరెడ్డి పాల్గొన్నారు.

# బలవర్ధక ఆహారంతో బహుళ ప్రయోజనాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 6)

ఫోర్టిఫైడ్ ఆహారం ఆరోగ్యానికి సోపానం అంటూ విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారు సమాజంలో అవగాహన కలిగిస్తున్నారు.శనివారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో సంబంధిత వాల్ పోస్టర్లను ఎంఈవో-2 శ్రీనివాసులు,ఫౌండేషన్ ప్రోగ్రాం అసోసియేట్ శ్యాంబాబు ఆవిష్కరించారు.టాటాట్రస్ట్స్ వారి సహకారంతో సమాజంలో ఆరోగ్య అవగాహన కలిగించేందుకు విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ వారు ఈ బృహత్కార్యాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఫోర్టిఫైడ్ ఆహార పదార్థాల్లో ఐరన్,విటమిన్ ఏ, బి 12, ఫోలిక్ యాసిడ్ తదితర పోషకాలు లభిస్తాయని, బియ్యం, ఉప్పు,నూనె,పాలు తదితర ఆహార ఉత్పత్తుల కొనుగోలు సమయంలో +ఎఫ్ గుర్తు వున్న వాటినే కొనుగోలు చేయాలన్నారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో గోడపత్రాలను అంటించి అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఆర్పీలు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు ముత్తోజుకు ఘనసన్మానం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 6)

మండల కేంద్రమైన తర్లుపాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ప్రధానో పాధ్యాయులుగా ఎంపిక కాబడిన ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ల చేతుల మీదుగా గురుపూజోత్సవ సందర్భంగా విజయవాడలోని ఏ వన్ఫంక్షన్హాల్లోఅవార్డుపొందడంజరిగింది. దీంతో స్థానిక పాఠశాల సిబ్బందిఆయననుఘనంగాసన్మానంచేశారు.ఈసందర్భంగాపాఠశాలలో వచ్చే సంవత్సరం రిటైర్డ్ కాబోతున్న తెలుగు ఉపాధ్యాయులు ఎం.వి,రమణను,అలాగేసైన్స్ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల పని చేస్తున్న కె బ్రహ్మానందం ల ను ఘనంగా సన్మానించారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ శుభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయులు వనిపెంట రమేష్‌కు ఘన సత్కారం

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టంబర్ 6)

మండలంలోని చింతకుంట హరిజనవాడలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వనిపెంట రమేష్ కు సెప్టెంబర్ ఐదవ తేదీన ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి ఒంగోలులోని విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, ఒక విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు చంద్రమౌళీశ్వర్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పలువురు శాసనసభ్యులు, అధికారులు ఘనంగా సత్కరించారు. విద్యా రంగంలో ఉపాధ్యాయునిగా అతను చేసిన సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు ఇవ్వడమైనది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వనిపెంట రమేష్ ను చింతకుంట విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు కొనకనమిట్ల మండలంలోని ఉపాధ్యాయులు, కొనకనమిట్ల మండల విద్యాశాఖ అధికారులు డాంగే షరీఫ్, బరిగె నరసింహారావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి విద్యార్థుల అభివృద్ధికి వనిపెంట రమేష్ చేస్తున్న కృషిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# బై బై గణేష



# భారీగా తరలిన "గణనాథులు"



**నిమజ్జనాలతో కిక్కిరిసిన కొత్తపట్నం సముద్ర తీరం**
**ఒకే రోజు వేలాదిగా తరలిన గణేష్ విగ్రహాలు**
**ఆదివారం చంద్రగ్రహణం రావటమే కారణం**







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 6) జిల్లా వ్యాప్తంగా శనివారం వినాయక విగ్రహాల నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. ఒకే రోజు వేలాది విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్లాయి. పట్టణాలలో, గ్రామాలలో ఒకేసారి వినాయకుని విగ్రహాలు ఊరేగింపుగా తరలించడంతో అన్ని ప్రాంతాలలో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. పోలీసుల సూచనలతో, భారీ బందోబస్తులతో గణేశుల ఊరేగింపులు జరిగాయి. డీజే లతో, కోలాటాలతో, భజనలతో, హిజ్రాల నృత్యాలతో యువత మార్మోగేలా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా అన్నదానాలు జరిగాయి. ఆదివారం చంద్రగ్రహణం రావడంతో శనివారమే జిల్లాలోని అన్ని విగ్రహాలు నిమర్జనానికి బయలుదేరి వెళ్లాయి. దీంతో కొత్తపట్నం సముద్ర తీర ప్రాంతం తో పాటుగా, పాకల సముద్ర తీరంలో కూడా వేలాదిమంది గణనాథులు నిమజ్జనానికి తరలివచ్చారు. దీంతో తీర ప్రాంతమంతా భక్తులతో, గణనాథులతో కిక్కిరిసిపోయింది. జిల్లా ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో తీర ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏదైనా ప్రమాదాలు వాటిల్లకుండా గజ ఈతగాడులను సిద్ధంగా ఉంచారు. సముద్ర తీరంలోనే కాకుండా సాగర్ జలాలు వచ్చే కాలువలలో కూడా గణేష నిమజ్జనాలు గణనీయంగా జరిగాయి. గ్రామీణ ప్రాంత వాసులు ఎక్కువ భాగం దగ్గరలోని సాగర్ కాలువలలో, చెరువులలో, నీటిమడుగులలో నిమర్జనాలు చేశారు. ఇది ఏమైనా జిల్లా వ్యాప్తంగా నిమర్జనాలతో కొత్త శోభ అలుముకుంది.









